మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 13 ఏప్రిల్ 2024
పేజీలు 8



- డిపాజిట్ రాణి బిజెపికి ఓటు వేసి దండగ
- జర్నలిస్టుల సమస్యలపై సీఎం సానుకూలం
- పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి
- 1000 కోట్లతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

### కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా

# కార్యకర్తలు పని చేయాలి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం చూసి ఇతర పార్టీల వారు కాంగ్రెస్‌లోకి రావడానికి సుముఖతతో ఉన్నారని వారందరినీ చేర్చుకోవాలన్నారు తనకు టికెట్ రావడానికి పార్టీ ముఖ్య నేతలు ఎమ్మెల్యేలు కార్యకర్తల దీవెనలే కారణమని అన్నారు అందుకే వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అదేవిధంగా తనను గెలిపించే బాధ్యతను కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమైనవని కొన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పని చేద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు పార్లమెంటు స్థానాలు గెలిస్తే ఢిల్లీలో సీఎం రేవంత్‌కు బలం పెరుగుతుందని కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తద్వారా మహబూబ్ నగర్ అభివృద్ధి చెందుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తన గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు ఇప్పుడు కూడా అదే విధంగా ప్రతి కార్యకర్త కూడా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తానని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలకు అభ్యర్థులు వేరైనా లోలోపల ఒక్కటేనని వారిని నమ్మవద్దన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు చేసింది ఏమీ లేదని వారు అన్నారు గత ప్రభుత్వంలో రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి

మిగతా 2లో



## రైస్ మిల్ యజమాని పై

# నాన్ బెయిలబుల్ కేసు నమోదు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో గల సాయి కృష్ణ రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి పై ప్రభుత్వం నిర్ణయించిన మేరసీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందచేయని ఓ రైస్‌మిల్ యజమాని పైనాన్ బెయిలబుల్ కేసు నమోదు అయ్యినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ధన్వాడ మండల పరిధిలోని కొండా పూర్ గ్రామంలో గల సాయి కృష్ణ రైస్ మిల్ ను ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా అదనపు ( రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన 1.8 కోట్ల విలువగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తించారు.దీనిపై జిల్లా కలెక్టర్ రైస్ మిల్ యజమానిపై ధన్వాడ పోలీస్ స్టేషన్ లో సివిల్ సప్లై డిఎం దేవదాస్ తో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి పై ఎఫ్ఎఆర్ చేసి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎంఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ పంపిణీ చేయనందుకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## చెంచుపెంటల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఉదయ్ కుమార్



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల, అమ్రాబాద్ మండలాల్లోని ఫరహాబాద్, కుడిచింతల బయలు, సార్లపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు సమకూర్చాలన్నారు. చెంచుపెంటల్లోమొదటిసారి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా వసతులను కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఆయనవెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి

### - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌పార్టీ ప్రజా పాలనపై అసత్య ప్రచారాలు చేస్తున్న బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను, ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని ఎంపి అభ్యర్థి,సీడబ్ల్యూసీ ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి కోరారు. శుక్రవారం కోయిలకొండ మండలం ఆచార్యపురం గ్రామంలో ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిలను శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేపట్టి శాలువాలతో సన్మానించిన అనంతరం లింగాయత్ కళ్యాణ మండపంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ఘాటుగా ప్రతిపక్ష పార్టీ లపై వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 10 యేండ్ల నరకయాతన కెసిఅర్ ప్రభుత్వపాలనను గద్దెదించిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 6 గ్యారంటీ పథకాలను అమలుపరుస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగుతున్న ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు గురివింద గింజ నీతులు వల్లిస్తున్నారని అయన విమర్శించారు. బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో





సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా ఇస్తామని పొందుపరిచి 10 యేండ్లు మోసచేయడమే కాకుండా 2022 సం,వరకు దేశంలో ఇల్లులేని నిరుపేదలుండారని దగాచేసి నమో భారత్ అని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.దేశంలో రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వ్యవసాయాన్ని ప్రైవేటీకరణ చేసి

మిగతా 2లో

# 15 ఏళ్ల యువకుడికి అరుదైన సమస్య

**ఊపిరితిత్తులు పనిచేయక నడిస్తే ఆయాసం,సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో సరిచేసిన అమోర్ వైద్యులు..9 గంటల పాటు సుదీర్ఘంగా ఆపరేషన్,**




హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అమోర్ కేన్సర్ సెంటర్కు 15 ఏళ్ల యువకుడు వచ్చాడు. అతడిని నిశితంగా పరీక్షించి,శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రి ఎండీ డాక్టర్ కిశోర్ బి.రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. పురుషులు అందరికీ ఎద భాగం సమతలంగా ఉంటుంది.కానీ 15 ఏళ్ల యువకుడికి పుట్టుకతోనే ఒక అవకరం ఏర్పడింది. కుడివైపు ఎద భాగం బాగా లోతుకు నొక్కుకు పోయినట్లు ఉంది. దీనివల్ల అటువైపు ఉండే ఊపిరితిత్తులు కూడా లోపలకు నొక్కుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందేది కాదు. కొంతదూరం నడిచినా విపరీతమైన ఆయాసం వచ్చేది. దీంతో అతడు బాగా ఇబ్బంది పడేవాడు. పలు ఆస్పత్రులకు తిరిగినా ఇందులోని సంక్లిష్టత కారణంగా ఎవరూ కేసు తీసుకోవడానికి ఇష్టపడలేదు. ఆ యువకుడికి పుట్టుకతోనే సమస్య ఉంది. ఎద భాగం లోపలకు నొక్కుకుపోయి ఉండటం వల్ల ఊపిరితిత్తులు కూడా సరిగా పనిచేయని పరిస్థితి ఏర్పడింది. దీన్ని వైద్య పరిభాషలో పెక్టస్ ఎక్స్కవాటమ్ అంటారు. ఈ సమస్య ఉన్నవారికి ఊపిరితిత్తులు కూడా బాగా లోపలకు నొక్కుకుపోతాయి. సాధారణంగా మనం




ఊపిరి పీల్చుకునేటప్పుడు ఎద భాగం ముందుకు వస్తుంది. ఊపిరి విడిచిపెట్టేటప్పుడు అది లోపలకు వెళ్తుంది. కానీ, ఈ కేసులో అలా కాకపోవడం వల్ల అతడికి ఊపిరి కూడా సరిగా అందేది కాదు. ఇందుకు చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ముందుగా అతడి పక్కటెముకలను కత్తిరించి, లోపల అవసరమైన చోట మెటల్ బార్లు, రిబ్ ప్లేట్లు పెట్టాం. ఈ మెటల్ బార్లను పక్కటెముకల్లో రెండోదాని కింద, ఐదో పక్కటెముక కింద పెట్టాల్సి వచ్చింది. రెండు రిబ్ ప్లేట్లను కూడా పెట్టి, వాటిని పక్కటెముకలకు స్క్రూలతో బిగించాం. రెండు ప్రధాన ఫ్లాప్ కవర్లు కూడా పెట్టడం వల్ల ఎద భాగం మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం చెస్ట్ డ్రెయిన్ కూడా పెట్టాం అని డాక్టర్ కిశోర్ బి.రెడ్డి వివరించారు. ఈ మొత్తం శస్త్రచికిత్సకు దాదాపు 9 గంటలకు పైగా సమయం పట్టింది. ఇందులో ప్రధానంగా కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ కె. అరుణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అభినందన్,ఐసీయూ స్పెషలిస్టు డాక్టర్ జె.శ్రీనివాస్, ఎమర్జెన్సీ వైద్య నిపుణుడు డాక్టర్ జయశేఖర్, అనెస్థటిస్టులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మహేష్, రీహాబిలిటేషన్ బృఎందం ఎంతో కష్టపడ్డారు. ప్రత్యేకమైన ఆపరేషన్ థియేటర్ సిబ్బంది, ఐసీయూ సిబ్బంది, నర్సులు సైతం అతడు కోలుకోవడానికి సహపడ్డారు. వీరందరి సమిష్టి నైపుణ్యం, నిబద్ధత వల్లే శస్త్రచికిత్స పూర్తిగా విజయవంతం కావడం, రోగి వేగంగా కోలుకోవడం సాధ్యమైంది. శస్త్రచికిత్స నుంచి కోలుకున్న తర్వాత రోగికి పల్మనరీ ఫంక్షన్ టెస్టు చేయగా, పూర్తి సంతృఎప్తికరమైన ఫలితాలు వచ్చాయి. అతడు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవడంతో పాటు తన పనులన్నీ చేసుకోగలుగుతున్నాడు.

## యాభై వేల కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్‌ను అధిగమించిన మలబార్ వజ్రాభరణాల సంస్థ

సోమాజిగూడ / మేజర్ న్యూస్ : బంగారం ,వజ్రాలు తదితర ఆభరణాల వ్యాపారాలలో ప్రముఖ సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాభై వేల కోట్ల రూపాయిలకు మించి రికార్డు వార్షిక టర్నోవర్ సాధించినట్లు పేర్కొంది. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థను మరింతగా విస్తరించే భాగంలో రానున్న రోజులలో న్యూజిలాండ్, ఈజిప్ట్, బంగ్లాదేశ్ తో పాటు, ఐరోపాలోని మరికొన్ని ప్రాంతాల్లో అదనంగా కొత్త షోరూములను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి, వచ్చే ఏడాది లోపు 100 కొత్త షోరూములు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. తద్వారా అదనంగా 7,000 మంది ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా వర్క్ ఫోర్స్ ను 28,000కి పెంచడం మరో లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. అలాగే జార్ఖండ్, గోవా, అస్సాం, త్రిపుర మరియు జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు మలబార్ ఉనికిని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు . కాగా నేటి వరకు, మలబార్ గ్రూప్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సేవా కార్యక్రమాల కోసం 234 కోట్ల రూపాయలు ఖర్చు చేయపడ్డాయని అన్నారు. ప్రపంచంలోనే ఆరవ అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా నిలిచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, డెలాయిట్ యొక్క గ్లోబల్ ర్యాంకింగ్ ఆఫ్ లగ్జరీ ప్రోడక్ట్స్ 19వ ర్యాంక్ సాధించడమే కాకుండా, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 51,218 కోట్ల వార్షిక రిటైల్ గ్లోబల్ టర్నోవర్తో ఒక మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. కేరళలో ప్రధాన కార్యాలయం కలిగిన మలబార్ గోల్డ్ డైమండ్స్ కేవలం మూడు దశాబ్దాలలోనే, ప్రపంచ ఆభరణాల పరిశ్రమలో అపూర్వమైన విజయాన్ని సాధించింది. భారతదేశంతో పాటు విదేశీ




మార్కెట్లలో విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్న మలబార్, ఆభరణాల రిటైల్ వ్యాపారంలో గ్లోబల్ లీడర్ గా తమ స్థానాన్ని బలోపేతం చేసుకునే లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాష్ట్రాలలో మరికొన్ని షోరూములను ప్రారంభించడంతో పాటు, మలబార్ గోల్డ్ డైమండ్స్ తన ఉనికిని జార్ఖండ్, గోవా, అస్సాం, త్రిపుర మరియు జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు కూడా విస్తరించాలని యోచిస్తోందని అన్నారు. భారతదేశంతో పాటు యూఏఈ, ఖతార్, కువైట్, ఒమన్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, సింగపూర్, మలేషియా, అమెరికా, కెనడా, బ్రిటన్ మరియు ఆస్ట్రేలియాలో మలబార్ షోరూములను కలిగి ఉందని అత్యాధునిక డిజైన్ స్టూడియో, శిక్షణ కేంద్రం, పరిశోధన మరియు అభివృఎద్ధి విభాగాన్ని కూడా మలబార్ గోల్డ్ డైమండ్స్ కలిగి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఎర్నెస్ట్ యంగ్, డెలాయిట్, యాక్సెంచర్ మరియు ఐబీఎం వంటి కన్సల్టింగ్ సంస్థల సేవలను మలబార్ గ్రూపు ఉపయోగించుకుంటుందని అన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

వికారాబాద్,మేజర్న్యూస్(ఏప్రిల్10):చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని వికారాబాద్ అసె ంబ్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డా.గడ్డం రంజిత్ రెడ్డిని మన కాంగ్రెస్ పార్టీ అదిష్టానం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారిని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉగాది కవి సమ్మేళనం



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ లోని చైతన్య విద్యానికేతన్ లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, నాలేశ్వరం శంకర్ లు హాజరయ్యారు. గంట మనోహర్ రెడ్డి అధ్యక్షతన 60 మంది కవులు కవి సమ్మేళనం జరిపించారు. ఈ కార్యక్రమం చైతన్య కళానికేతన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు స్వాగతోపన్యాసం చేస్తూ కవుల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. నేటి సమాజంలో అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాకిటి రామిరెడ్డి, సంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ఎంఏ అడ్వైజర్ లింగాగౌడ్, మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు కే నాగరాజు, కార్యదర్శి జి అశోక్, కోశాధికారి పరశురాం గౌడ్, కవులు డాక్టర్ నందనం సృఎజనాకర్, వేముల సత్యనారాయణ, సోమయాజులు, చింత రామకృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూ ఎస్ బెస్ట్ లిలికొయ్ హెూల్డింగ్స్ నుంచి 0.55 యూ ఎస్ మిలియన్ డాలర్ల బ్యాగ్ ల అర్డర్ పొందిన డెవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: డెవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్. క్లౌడ్, ఆటోమేషన్ మరియు డేటా టెక్నాలజీల ద్వారా డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ను అందజేసే ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొవైడర్, అమెరికా లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ఒక మార్గదర్శక ఎకోసిస్టమ్ ప్రొవైడర్ లికొలి అమెరికా లో విలువైన దాని ప్రారంభ వర్క్ ఆర్డర్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ తో 0.55 మిలియన్లు. ఈ మైలురాయి లిలికోయ్ హోల్డింగ్స్, యొక్క ఇటీవలి దేవ్ ఐటి లో నియంత్రణ ఆసక్తిని కొనుగోలు చేయడం ద్వారా పరివర్తనాత్మక భాగస్వామ్యానికి నాంది పలికింది. పని యొక్క పరిధి లికోలి యొక్క అనుబంధ కంపెనీలలో ఒకదాని యొక్క నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా అనుకూల సాఫ్ట్వేర్ అభివృఎద్ధిని కలిగి ఉంటుంది. అదనంగా దేవ్.ఐటి, లెకోలీ యొక్క సమూహం మరియు నెట్వర్క్ ఎంటిటీలలో ఐ టి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడానికి, క్రమబద్ధీకరించడానికి మరియు బలోపేతం చేయడానికి 40+ అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులతో కూడిన ప్రత్యేక బృఎందాన్ని ఏర్పాటు చేసున్నట్లు సంస్థ ప్రతినిదులు తెలిపారు. దేవ్ ఐ.టి యొక్క త్యాధునిక 247 నెట్వర్క్ ఆపరేషన్స్ సెంటర్ ఈ సమగ్ర మద్దతును సులభతరం చేస్తుంది, అతుకులు లేని కార్యకలాపాలకు మరియు సాంకేతిక నైపుణ్యానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ముందుచూపుతో, దేవ్ ఐటి, లిలికోయ్ సముపార్జన ద్వారా అంతర్జాతీయ అవకాశాల పెరుగుదలను అంచనా వేస్తుంది, ఇది ప్రపంచ స్థాయిలో మరింత వృఎద్ధి మరియు సహకారానికి వేదికను ఏర్పాటు చేస్తుందనీ సంస్థ పేర్కొంది

## బైసాఖి వేడుకలకు ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సిక్కు మతం స్థాపించిన రోజును పురస్కరించుకుని శనివారం నిర్వహించే బైసాఖి వేడుకలకు అమీర్ పేట గురుద్వార్ ప్రతినిధులు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుద్వార్ అధ్యక్షులు దర్శన్ సింగ్, సెక్రెటరీ సురేందర్ సింగ్, ఛైర్మన్ అజిత్ సింగ్, ఇతర కమిటీ సభ్యులు ఉన్నారు.

## నేడు వామపక్షాల జిల్లా సదస్సు




**పాలమూరు మేజర్‌న్యూస్:** సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నేడు స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వామపక్షాల జిల్లా సదస్సు నిర్వహించ ఉన్నామని వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐఎం మాస్‌లైన్ జిల్లా కార్యదర్శులు ఏ. రాములు, బాలకృష్ణ, సిహెచ్ రామ చందర్ జిల్లా సదస్సుపై మాట్లాడారు. బిజెపి మతతత్వ కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ, బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఓడించాలని, బిజెపిని గద్దదింపాలని లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సదస్సుకు సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల మల్లేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరైతున్నారని వారు తెలిపారు. వామపక్ష పార్టీల కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నాయకులు కీల్లె గోపాల్, నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, సిపిఐ నాయకులు రాము పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ విరాళం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా మచారం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత జలంధర్ రెడ్డి 50.000 విలువచేసే 500 టీ షర్ట్స్ అమ్రాబాద్ మండలానికి విరాళం ఇస్తున్నారు జలంధర్ రెడ్డి తాను ఏ కార్యక్రమాలు అమ్రాబాద్ మండలంలో చేసిన ఎల్లవేళలా నేను ఉన్నాను అంటూ పుట్టిన గడ్డమీద ఏదో సేవ చేయాలన్న తపనతో తాను మాచారం గ్రామంలో కూడా గుడి బడి రోడ్లు వేయించినారు కంటిచూపు తక్కువగా ఉన్నవారికి కంటి ఆపరేషన్లు చేయించినారు అతను ఈ మండలంలో పుట్టినందుకు ప్రజలు అతనికి ఎంతో రుణపడి ఉన్నారు అని మండల ప్రజలు చెప్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయమందించిన జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక రాములు గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, అనంతరం కుటుంబ సభ్యులకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన వెంకట్రాములు సాగర్ ప్రమాదానికి గురి కావడంతో, అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు, వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న తన కార్యకర్తలను ఎల్లవేళలా అండగా చూసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు.ఆర్థిక సాయం అందించిన వారిలో టిఎంఆర్ యువసేన నాయకులు టైలర్ రవి, రామాంజనేయులు ,నాగరాజు, నీలం రవిలు ఉన్నారు.

## రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు దేవరకద్ర ఎస్ఐ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎస్సై బి.నాగన్నను రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం నమాజ్ అనంతరం స్థానిక దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో సన్మానించి, స్వీట్లు తినిపించడం జరిగింది. అనంతరం ఎస్సై నాగన్న కౌకుంట్ల మీడియా మిత్రుడు ఎండి .యాకుబ్ కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం దగ్గర కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు అమలు చేసి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి సాగునీరు తీసుకువచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని వారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి. రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, ఎంపీటీసీలు సత్యయ్య గౌడ్, మహేందర్ నాయక్, మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు (మా జి ఎంపిటిసి )యాదవ్ కుమార్, కొండారెడ్డి, గౌస్, రవి నాయక్, సంపత్ కుమార్, రామస్వామి, నాగరాజు, శేఖర్, అయ్యవారిపల్లి మోహన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, పార్టీ యువ నాయకులు మనోజ్ కుమార్ ,విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అమరవీరుల ఆశయ సాధన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆటో కార్మికుల సమిష్టి కృషి మార్చి ఒకటో తారీకు నుండి ఈ వేసవి కాలం మొత్తం ఫిల్టర్ వాటర్ చల్లని నీటిని సరఫరా చేస్తూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న ప్రజలకు దాహార్తి తీర్చడానికి రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని, ఇంకా ఈ మూడు నెలలు పాటు ఈ చలివేంద్రం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ దాహార్తి తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉస్మాన్, గౌరవ అధ్యక్షులు అషు ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి అఖిల్, మీడియా ఇంచార్జ్ అన్వర్, గౌరవ సలహాదారులు ముస్తాక్, కాజా మియా, హరి సింగ్, శ్రీనివాసచారి, స్టీరింగ్ కమిటీ యాక్షన్ కమిటీ సభ్యులు జహంగీర్, బురాన్, చందు, కాజ మియా,అశోక్, శివ,చాంద్ మియా, లక్ష్మయ్య,అజ్జు, షౌకత్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి





**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** మండలంలలో మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి.. అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మద్దిమడుగు, మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంగుంట్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మల్లు రవి గెలుపుతో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిజాంపేట నియోజకవర్గం అని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రవి గెలుపుతో ఉషా నదిపై బ్రిడ్జ్ మరియు మద్దిమడుగు ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు త్రాగునీరు సమస్యను మరియు నెట్వర్క్ సమస్యను కూడా గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు... ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు కాబట్టి మన నాగర్కర్నూల్ నుంచి మల్లు రవిని అత్యధిక మెజార్టీ

## శుభకార్యాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో పలు శుభకార్యాలకు, పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి జి కవిత. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# గిరిపుత్రుల పూజలందుకునే కోదండ రాముడు

## - 15 నుంచి కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు









**లింగాల, మేజర్ న్యూస్:** నిజాం ప్రభుత్వ కాలం నుండి గిరిజనులు ఇతరులు కలిసి ప్రతి సంవత్సరం లింగాలలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ సప్తమి మొదలుకొని చైత్ర బహుళ ద్వాదశి వరకు బ్రహ్మోత్సవాలు జరుపుతారు. నిజాం ప్రభుత్వ కాలంలో గిరిజనులు అప్పటి ప్రభుత్వ సహకార ఈ ఉత్సవాలను జరుపుకోవడం జరిగేది. కాలానుగుణంగా గిరిజనులు, ఇతరులు కలిసి గ్రామంలో చందాలు వసూలు చేసి ఈ ఉత్సవాలను జరుపుకోవడం ఆచారంగా మారింది. గత కొన్నేళ్ల నుంచి ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయలు అమ్ముకునేందుకు, తై బజార్ వసూలు చేసుకునెందుకు వేలం వేసి వచ్చిన ఆదాయంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయ చరిత్ర: లింగాల మండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయం అతిపురాతనమైన దేవాలయాలలో ఒకటి. ఇక్కడ ప్రతి సంవత్సరం 11 రోజులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు జరుపుకునే జాతర ఇది. శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని క్రీ.శ .11వ శతాబ్దంలో నిర్మించారని చరిత్రకారుల అభిప్రాయం. ఇక్కడ నైజాం ప్రభుత్వ కాలం నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి. 1168 లో ఈ ప్రాంతాన్ని తాండ్రా అనే సామంతుడు పాలించాడు. ఇతను వర్తమానపూర చోళులకు సగోత్రుడైన సామంతుడు. ఇతను ఈ ప్రాంతంలో ఎన్నో దేవాలయాలను కట్టించా డని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. లింగాలలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి వెనక నుండి చూసినప్పుడు గర్భగుడి శిఖరం పిరమిడ్ ఆకారంలో కనిపిస్తుంది. దీనిలో అర్థ మండపం, కళ్యాణ మండపం, సభా మండపం, ధ్వజస్తంభం, బలిపీఠం, ప్రకారానికి ముఖ మండపాలు ఉన్నాయి. గర్భ మండపానికి ద్వార పాలకులు, అర్ధమండపానికి జయ, విజయులు ఉన్నారు. ద్వార పాలకులలో ఎడమవైపు ప్రతిమకు కుచ బంధం ఉంది. 14 శతాబ్దంలో చింతకుంట ప్రభువులు దేవాలయం ఉత్సవమూర్తులను చేయించారు. వీటిని ఎవరో అపారించారు. దాంతో గ్రామ ప్రజల ప్రజలందరూ చందాలు వేసుకొని కొత్తవి చేయించారు. నిజాం ప్రభుత్వ కాలంలో క్రీ.శ 1880 తర్వాత ఈ దేవాలయం ఎంతో అభివృద్ధి చెందింది. అప్పటి ఇన్స్పెక్టర్ జనరల్ హంకిస్ దొర లింగాల సెటిల్మెంట్ గ్రామంగా చేసి నిజాం రాజ్యంలో ఉన్న వివిధ జిల్లాలలో ఉన్న కరుడుగట్టిన గజదొంగలను ఇక్కడికి పట్టుకొని వచ్చి వారిలో మార్పు తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేశారు. వీరు ఇక్కడనే కుటుంబాలను ఏర్పాటు చేసుకునే విధంగా ఆయన ప్రత్యేకంగా కృషి చేశారు. ప్రతి శనివారం ఈ దేవాలయంలో తప్పనిసరిగా పూజలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. స్వయంగా పోలీస్ అధికారులు దగ్గర ఉండి పూజలు నిర్వహించేవారు. మహమ్మదీయుడైనప్పటికీ మత సామరస్యానికి ప్రతీకగా వీరు హిందూ మత ఆచారాల ప్రకారం దేవాలయంలో పూజలు నిర్వహించే వారని కొంతమంది వృద్ధులు తెలిపారు. నిత్య పూజల కోసం ప్రత్యేకంగా పూజారులను రప్పించి వారికి బాధ్యతను అప్పగించడం జరిగింది. నిత్యార్చన, బ్రహ్మోత్సవం, వాహన సేవలు, రథోత్సవం తదితర సేవలను ఇనిస్పెక్టర్ జనరల్ దగ్గర ఉండి చేయించేవారు. మహమ్మదీయుడైన ఈ దేవాలయంలో ఉత్సవాల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి తన లౌకిక తత్వాన్ని చాటినట్లు ప్రజలు ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారు. పూర్వం రథోత్సవం సందర్భంగా దాని ముందు పోలీసులు తుపాకులను పేల్చి సైనిక వందనం చేసిన తర్వాతనే తేరు కదిలేదని చెబుతుంటారు. దేవాలయంలోని మూల విగ్రహాలు నల్ల రాతివి. సీతారామలక్ష్మణుల ప్రతిమలు వేరువేరుగా ప్రభలతో పాటు మలచబడి మిక్కిలి సుందరంగా ఉన్నాయి. కానీ కాలక్రమేనా సీతా ప్రతిమ ఎలాగో నడుము వద్ద కొంత పగిలింది. ఇది గ్రహించిన గ్రామస్తులు కొత్తవి చేయించారు. ఈ దేవాలయం ఆవరణలో కళ్యాణమండపాన్ని దాతలు నిర్మించారు. చైత్ర శుద్ధ నవమి రోజు సీతారాముల కళ్యాణం ఘనంగా జరుగుతుంది. ఈ కళ్యాణం చూడడానికి ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు. గత కొన్ని సంవత్సరాల నుండి దాతల సహకారంతో దేవాలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇంకా ఈ దేవాలయం ఎంతో అభివృద్ధి జరగాల్సి ఉంది. బ్రహ్మోత్సవాల వివరాలు: శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల గురించి ఆలయ పూజారి ధరూరు రంగాచార్యులు, శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ వివరించారు. 15న సాయంత్రం పూర్వాహోవచనం, అఖండ దీపారాధన, ఋత్విగ్గము, రక్షాబంధనం, రాత్రికి అంకురార్పణం, మంగళ శాసనములు 16న అగ్ని ప్రతిష్ట,మధ్యాహ్నం 12 గంటలకు ధ్వజారోహణము, సాయంత్రం 4 గంటలకు భేరీ పూజ దేవతాహ్వానము, రాత్రి 7 గంటలకు బలి హరణం, 8 గంటలకు ఎదుర్కొల్లు సేవ 17న ఉదయం 9 గంటలకు బలిహరణం, ఉదయం 11:30 నిమిషాలకు సీతారాముల కళ్యాణోత్సవం, రాత్రికి వేదపారాయణం 18న హోమం, బలిహరణం, రాత్రికి హనుమంత వాహ సేవ 19,20 తేదీలలో హోరీమం, బలిహరణం, వేద పారాయణం 21న హోమం బలిహరణం రాత్రికి చిన్న తేరు (పుష్పరథం) 22న హోమం, బలిహరణం రాత్రికి విమాన రథోత్సవము ( పెద్దతేరు) 23న రాత్రికి భజన, సాంస్కృతి కార్యక్రమాలు, సలేశ్వర క్షేత్రంలో పుణ్యస్నానాలు 24న ఉదయం 8 గంటలకు పూర్ణాహుతి, చక్రతీర్థం సాయంత్రం పుష్పయాగం, సప్తవర్ణాలు, ఏకాంత సేవ,మే 5న రాత్రికి పొన్న సేవ. అందరి భాగస్వామ్యంతో ఆలయ అభివృద్ధికి చర్యలు పూజారి భాస్కర్ అధ్యక్షులు, శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, లింగాల. ఎంతో ప్రశస్థి గల శ్రీ కోదండ రామస్వామి ఆలయం పురాతనమైనది. గిరిజన ప్రాంతంలో కొలువైన శ్రీ కోదండ రామచంద్రుడు ఎంతో మహిమాన్వితుడు. భక్తుల పాలిట కొంగుబంగారమైనటువంటి శ్రీ కోదండరామ స్వామి ఆలయం దాతల సహకారంతో అభివృద్ధికి నోచుకుంది. భక్తులకు మెరుగైన వసతులను కల్పించి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టాం. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి ఆలయ విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించుటకు ప్రణాళికలు రూపొందించి, అమలుకు చర్యలు చేపట్టాం.

## రైతు ఆగ్రోస్ నూతన షాప్ ప్రారంభోత్సవం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో రైతు ఆగ్రోస్ (ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్) యు.నరేష్ కుమార్ ,రాము యాదవ్ ,ఆనంద్ యాదవ్, గార్ల నూతన షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి, టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభు, ఓబిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు, ముచ్చింతల సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జయన్న, కురుమూర్తి, బేరి నాగన్న ,తుమ్మల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై ,విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులకు, గ్రామ ప్రజలకు, రైతు ఆగ్రోస్ నిర్వాహకులు నరేష్, రాము, ఆనంద్, అభినందనలు తెలిపారు.

## జటప్రోలు అంబేద్కర్ విగ్రహానికి కొత్త పెయింట్ వేయించిన దాత కె.మహానంది రెడ్డి

### - మహానంది రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అంబేద్కర్ కమిటీ సభ్యులు



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జటప్రోలు మెయిన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మరియు ఐరన్ గ్రిల్స్ కు దిమ్మెలకు శుక్రవారం, పదివేల రూపాయలతో కొత్త పెయింటింగ్ వేయించిన, దాత కే ,మహానంది రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా ఎంత మేధాశక్తి అంబేద్కర్లో ఉందని, ఆయన మన భారతదేశానికి అతి ముఖ్యమైన గ్రంథం రాజ్యాంగం రచించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు అన్ని కులాల వాళ్లకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారు, ప్రతి ఒక్కరికి ఆయన ఒక ఆయుధం లాంటి ఓటు హక్కును ఇచ్చారు. కేవలం మనకు ఆ ఓటు ఉన్నందునే రాజకీయ నాయకులకు ,ప్రజలకు సంబంధాలు ఉన్నాయని , ఓటు అనే ఆయుధం మనకు లేకపోతె ఏ ఒక్క నాయకుడు ప్రజలను పలకరించే వాళ్ళు కాదని ఆయన అన్నారు. అదేవిధంగా రాజ్యాంగం ద్వారా వార్డు మెంబర్ నుండి రాష్ట్రపతి వరకు , అటెండర్ నుండి సుప్రీంకోర్టు జడ్జి వరకు ఎదగవచ్చును అని అందుకు చదివే ఒక ఆయుధమని చదువుకుంటేనే మంచి భవిష్యత్తు బాగుపడుతుందని, భారతదేశ అన్నగారిన వర్గాల ప్రజల కోసం ఆయన కుటుంబాన్ని త్యాగం చేశారని, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమాన హక్కులు అందించిన మహానుభావుడు అంబేద్కర్ గారు, కావున నా వంతుగా ఈ సంవత్సరం ఏప్రిల్ 14 జయంతి కోసం పదివేల రూపాయలతో అంబేద్కర్ విగ్రహానికి నూతన పెయింట్ ను వేయించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, విగ్రహానికి కొత్త కలరు వేయించిన, మహానంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు : డీఎస్పీ ఎన్ లింగయ్య

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15వ తేదీన నారాయణపేట జిల్లా పర్యటన సందర్భంగా సింగారం చౌరస్తా శివారులో ఎలిప్యాడ్, మిని స్టేడియం గ్రౌండ్ లో పబ్లిక్ మీటింగ్, నారాయణపేట శివారులో పార్కింగ్ స్థలాలను బందోబస్తు ఏర్పాట్లు, బారికెట్స్ నిర్వహణ, ట్రాఫిక్ డైవర్షన్ మొదలగు వాటిని డీఎస్పీ ఎన్ లింగయ్య పరిశీలించి పోలీసు అధికారులు సీఐ శివశంకర్ ఎస్ఐ వెంకటేశ్వర్లలకు భద్రతాపరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.



# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

- బీజేపీలో చేరిన యువ నాయకుడు వడ్ల నందు, కోట్‌పల్లి ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు
- ఒక్కొక్కరుగా కారు దిగి కమలం, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు
- మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఒంటెద్దు పోకడల కారణంగానే బీఆర్ఎస్‌ను వీడుతున్న పార్టీ నాయకులు
- వికారాబాద్ నియోజకవర్గంలో రోజు రోజుకు వీక్ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్12)ःపార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంగా వికారాబాద్ నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది.బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు చాలా మంది బీఆర్ఎస్‌ను వీడి ఇతర పారీల్లో చేరారు.అంతే కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్ ఉద్యమకారులను,పార్టీ నేతలను పట్టించుకోలేదనే కారణంతో చాలా మంది పార్టీకి దూరంగా ఉన్నారు.పార్టీ నిర్వహించిన సమీక్ష సమావేశాలకు,ఇతర సమావేశాలకు కూడా తన అనుచరులకు తప్ప మిగతా పార్టీ నాయకులకు,మిగతా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలకు పోయారని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.ఆనంద్ తీరుపై విసుగు చెందిన చాలా మంది ఉద్యమకారులు,పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ నిర్లక్ష్య వైఖరి కారణంగానే వికారాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందామని, ఆనంద్‌ను పార్టీ పదవుల నుంచి తప్పించాలని పత్రిక ప్రకటనల్లో పేర్కొన్నారు. అయిన కూడా పార్టీ ఆదిష్టానం పట్టించుకోకపోవడంతో చాలా వరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమయ్యారు.వారం రోజుల క్రితం ధారూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్‌తో పాటు, నలుగురు సర్పంచులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.అదే విధంగా ఎంపి రంజిత్ రెడ్డి అనుచరులు చాలా వరకు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇటీవల చేరారు.తాజాగా శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు, తెలంగాణ విద్యార్థి విభాగం ఉద్యమ నాయకుడు వడ్ల నందు, కోట్ పల్లి ఎంపిపి ఎన్. శ్రీనివాస్ రెడ్డి,ధారూర్, కోట్ పల్లి మండలాల సర్పంచులు మూకుమ్మడిగా బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ రాష్ట్ర కార్యాలయం రాజ్యసభ సభ్యులు డాక్టర్. లక్షణ్, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డిల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఆనంద్ తరుపున ఎంపి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ ముత్యం రెడ్డి,మరికొంత మంది సీనియర్ నాయకులు గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు.

వారు కూడా పార్లమెంటు ఎన్నికల తర్వాత ఇతర పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది.అదే విధంగా త్వరలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్,బీజేపీ పార్టీల్లో చేరనున్నారని సమాచారం.ఏది ఏమైనా వికారాబాద్ నియోజకవర్గంలో రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ వీక్ అవుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ ఆదిష్టానం వికారాబాద్ నియోజకవర్గంపై దృష్టి పెట్టి పార్టీని సెట్ చేయాలని బీఆర్ఎస్ అభిమానులు కోరుతున్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12)ःపార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం బషీరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,నాయకులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, మాణిక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బంటు రాజు, సునిత దేవేందర్, రామ కృష్ణ, వెంకట్ రెడ్డి, బసంత్, వెంకటయ్య, నర్సింలు, సూర్య నాయక్, నర్సిరెడ్డి ,పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులకు దాదాపు 400 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుయ్యని సత్యనారాయణ రెడ్డి,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఫణిభూషణ్ నియామకం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ः భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్( ఐటీ సెల్ సోషల్ మీడియా ప్రోగ్రాం కోఆర్డినేటర్)గా ఫణిభూషణ్ చింతపల్లి ని నియమిస్తూ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నావజ్జుల నియామక పత్రాన్ని జారీ చేయగా, బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఫణి భూషణ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నుండి ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) రాష్ట్ర కార్యవర్గానికి కృత జ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణ చిత్తశుద్ధి అంకిత భావంతో బిజెపి పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయడంతో పాటు రాబో యే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలుపు కోసం సాయశక్తుల పనిచేస్తానని తెలిపారు.

# చేవెళ్ల ఎంపీ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలి

- పేదోడికి కాంగ్రెస్ పార్టీ అండ
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ः కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ గుప్తా, గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు అయబ్ ఖాన్, ముక్కంటి కురువ నర్సింలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు భాజపా దేశంలో రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని సూచించారు ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు పొందాలంటే చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో తాను ఎంపీగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉన్నానని అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. తనకు మరొకసారి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశం గుప్తా, హాజీం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్12)ःమర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన మంగలి మహేశ్ శుక్రవారం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అట్టి విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సనగారి కొండల్ రెడ్డి మహేశ్ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా సొసైటీ చైర్మన్ సనగారి ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చిరంజీవి రెడ్డి, మల్లారెడ్డి, పాండు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడిన సీనియర్ నేత రాజేందర్ రెడ్డి

- పార్టీలో గౌరవం లేకపోవడంతోనే పార్టీకి రాజీనామా
- విలేకరుల సమావేశంలో వెల్లడి



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ः బీఆర్ఎస్ పార్టీలో గౌరవం లేకపోవడంతోనే పార్టీ కి రాజీనామా చేస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో 2001 సంవత్సరం నుండి 23 సంవత్సరాలుగా పనిచేసినా పార్టీలో సరియైన గౌరవం ఇవ్వడం లేదని తెలిపారు.ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీకి పనిచేసిన వాళ్ళకి సరైన గౌరవం ఇవ్వడం లేదని, ఉద్యమ సమయంలో సొంత డబ్బులను ఖర్చు చేసి పార్టీ కి పని చేసినప్పటికీ పార్టీలో నామినేట్ పెదవులు కానీ,ఇతర పదవులు గాని, బీఆర్ఎస్ పార్టీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. మండల బీఆర్ఎస్ పార్టీలో గ్రూపులుగా ఏర్పడి పార్టీ పదవులు,నామినేట్ పదవులు వారే తీసుకున్నా రని అన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు లాల్ మొహమ్మద్,ఖుద్రత్, కరీం,షాబుద్దీన్,మాజీ సర్పంచ్ చంద్రయ్య,శ్రీధర్,ఖయ్యాం, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ అన్నా.. నారాయణపేట్ జిల్లా ఉంటద.. ఉండదా?

**- గవినోళ్ల శ్రీనివాస్**



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రయివేట్ టీవీ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇస్తూ తెలంగాణ లోని పాత కొత్త వి కలిపి 33 జిల్లాలను 17 జిల్లాలుగా కుదింపు చేస్తాము. దానికోసం త్వరలో కమిటీ వేసి తగిన చర్యలు తీసుకుంటాము అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడంతో రాష్ట్రము లో చాలా చిన్న జిల్లాలోని ప్రజల్లో ఆందోళనలో ఉన్నారు. త్వరలో నారాయణ పేట జిల్లా కు వస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి నారాయణ పేట జిల్లా ఉంటదా? ఉండదా? కొత్తగా ఏర్పడిన ఇక్కడి జిల్లాను రద్దు చేస్తారా అనే విషయానికి స్పష్టత ఇవ్వలని, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రము లో 60 పైగా జిల్లాలున్నాయి, చిన్న రాష్ట్రలల్లో కూడా చాలా జిల్లాలున్నాయని, అభివృద్ధి చెందాలి అంటే పరిపాలన వికేంద్రీకరణ జరగాలి, తద్వారానే అభివృద్ధి జరుగుతుంది డా. బి. అర్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేశారు, ప్రజలకు పరిపాలన వారి ముంగిట్లో ఉంటదని, ప్రజల ఆస్తులకు విలువ పెరుగుతుంది. అభివృద్ధి తోనే ప్రజల జీవన ప్రమాణలు పెరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి ద్రుష్టి కి తీసుకొని వచ్చారు, కొత్తగా ఏర్పడిన జిల్లా ను కొనసాగిస్తు మరింత అభివృద్ధి చెయ్యాలని అదేవిధంగా నారాయణ పేట్ నియోజకవర్గం లో మూడు నూతన మండలలు కానుకుర్తీ, కోటకొండ, గార్లపాడ్ గ్రామాలను మండలలుగా కూడా ఏర్పాటు చేయాలని , ఎన్నికల ముందు ఇక్కడి రైతులకు ప్రజలకు 69 జీవో ద్వారా సాగునీరు అందిస్తామన్న హామీ పై స్పష్టత నివ్వాలని జిల్లా సామజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఏరియా ఆసుపత్రి సందర్శించిన ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. హాస్పిటల్ సూపరిడెంట్, అధికారులతో మాట్లాడి రోగులకు కావాల్సిన మెరుగైన చికిత్సను అందించాలన్నారు. ఆయన వెంట ప్రవీణ్ రెడ్డి, దివాకర్, రామేశ్వర్ రెడ్డి, రోహిత్,భాస్కర్,గడ్డం వినోద్, అక్షయ్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## - బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాబోయే 30 ం ో జు ల ల ో కార్యక్షేత్రంలో ఉంటూ వారి వారికి కేటాయించిన బూత్ లలో ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును మూడు పర్యాయాలు కలిసేలా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను దేశ అభివృద్ధిని వివరిస్తూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి , మున్నూరు రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి రూరల్ మండలం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ..... బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కొరకై ప్రతి ఒక్క బూతు కార్యకర్త బూత్ కమిటీ అధ్యక్షుడు వనపర్తి మండలంలో భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, మండల నాయకులు చిన్నయ్య యాదవ్, లక్ష్మీ కాంతరెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్, వెంకటేష్, అంజి, శ్రీనివాస్ గౌడ్ , రాజేందర్, జైపాల్ రెడ్డి, మధు రెడ్డి, కుమార్, నవీన్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌పిఎల్ క్రికెట్ ప్రిమియర్ లీగ్ జెర్సీలను ఆవిష్కరించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని 22వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సి ఎస్ పి ఎల్ క్రికెట్ ప్రిమియర్ లీగ్ సీజన్ – 1 క్రికెట్ టీం ల జెర్సీ లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం సరిత మాట్లాడుతూ యువతను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను క్రికెట్ ప్రిమియర్ లీగ్ నిర్వహిస్తున్న భాస్కర్ యాదవ్ ను అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగై పోతున్న క్రీడా పోటీలను నిర్వహిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి గద్వాల ప్రాంతానికి పేరు తీసుకొని రావాలని సరిత సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మలమహానాడు శ్రీనివాసులు, డిటిడిసి నరసింహులు,నాగేంద్ర యాదవ్, నరహరి గౌడ్,తుమ్మల నర్సింహులు, కొటేష్,గువ్వల గోపాల్, టీఎన్ఆర్ జగదీష్, స్వామి నాయుడు, కొత్త గణేష్,ఇసుక పరుశరాముడు,ఇలియాస్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కోస్గి పట్టణంలో లక్ష్మి నరసింహ గార్డెన్ లో శుక్రవారం మాజీ గ్రంథాలయ చైర్మెన్ బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు షాసం రామకృష్ణ కుమారుడు నితీష్ కుమార్ ,చందన వివాహ వేడుకకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మాజీ స్పోర్ట్స్ అధారిటీ చైర్మెన్ వెంకటేశ్వర రెడ్డి, రాజ్ గోపాల్, బి.ఆర్.యస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## : హాజరైన ఎమ్మెల్యే దంపతులు, మాజీ మంత్రి



**తిమ్మాజీపేట, మేజర్‌న్యూస్:** వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల హరినామ స్మరణ.. వందలాది భక్తుల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మండలంలోని ఆవంచ గ్రామంలో శుక్రవారం ఆలయ ధర్మకర్త మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వందలాది తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ ఆవరణంలో వ్రతాలు నిర్వహించారు. అంతకుముందు మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్త మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి శ్రీనివాస్ బహదూర్ బాలరాజు రవీందర్ రెడ్డి దామోదర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మోహనా చారి నరేందర్ రెడ్డి బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456